
కథ

# నలుగురు నడిచే దారి

ప్రఫుల్లచంద్ర

ప్రజ్ఞ కాలేజీ ఇంటర్ విద్యార్థిని శివాని, కాలేజీ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది. ఎందుకు ఆత్మహత్య? విఫల ప్రేమా? మార్కులు తక్కువ వచ్చాయా? ర్యాగింగా?

వార్తా ఛానల్స్ గుప్పుమన్నాయి. నగరంలోని నిక్షేపరాయుళ్లు కాలేజీ వద్ద చేరారు. అప్పటికింకా భౌతికకాయం రోడ్డు మీదనే ఉంది. తల్లిదండ్రులు విలపిస్తున్నారు. పోలీసుల హడావుడి. క్రమంగా ఆమె ఆత్మహత్యకు కారణం బయటపడింది. నెలవారీ టెస్టులో ఆమె కాపీ చేస్తూ పట్టుపడిందట. లెక్చరర్ ఆమెను తిట్టాడన్నారు కొందరు. కొట్టాడన్నారు మరికొందరు.



Story

ఫలితం....ఆత్మహత్య.

దాంతో విద్యార్థి నాయకులు రెచ్చిపోయారు. ''ప్రైవేట్ కాలేజీలు నశించాలి ప్రిన్సిపల్ డౌన్!డౌన్! లెక్చరర్ సత్యప్రకాశ్‌కి బేడీలు వేయాలి'' అంటూ నినాదాలు చెలరేగాయి. కొందరు ఉత్సాహవంతులు కాలేజీలో దూరి విధ్వంసం సృష్టించారు. అదంతా ప్రత్యక్ష ప్రసారం చేశాయి వార్తా ఛానల్స్.

ప్రిన్సిపల్ సత్యప్రకాశ్‌ని సస్పెండ్ చేసినట్లు వార్త గుప్పుమంది. అయినా విద్యార్థి నాయకులు శాంతించలేదు. ఆ లెక్చరర్ మీద కేసు పెట్టమని, కూతురు మృతదేహం వద్ద విలపిస్తున్న తల్లిదండ్రులకు నూరిపోశారు.

***

సత్యప్రకాశ్ ఇంట్లో అడుగుపెట్టగానే అంతవరకూ గట్టిగా వాదించుకుంటున్న అమ్మ,నాన్న, భార్య నోళ్లు మూసుకున్నారు. నిస్త్రాణంగా వాలు కుర్చీలో కూలబడిన అతనికి వేడి వేడి టీ తెచ్చి ఇచ్చింది శ్వేత. తల్లిదండ్రులు చల్లగా జారుకున్నారు.


''నన్ను సస్పెండ్ చేశారు'' బాధగా అన్నాడు సత్యప్రకాశ్.

''తెలుసు. టీవీలో చూశాం'' గంభీరంగా అంది శ్వేత.

తాగుతున్న టీలో రెండు కన్నీటి చుక్కలు పడగా, కప్పు పక్కన పెట్టేశాడు అతడు. అనునయంగా భర్త భుజం మీద చెయ్యి వేసింది శ్వేత. ఇద్దరూ కళ్లు మూసుకొని గతంలోకి జారిపోయారు.

***

పెళ్లి చూపులకొచ్చిన సత్యప్రకాశ్ హుందా



తనం, మాటతీరు అతని ఆదర్శాలు ఎంతగానో నచ్చాయి శ్వేతకు. అయితే పెళ్లయి కాపురానికి వెళ్లాకనే ఆదర్శాల భర్తతో వేగడం ఎంత కష్టమో అర్థమయిందామెకు. ఓ రోజు సినిమాకెళితే హౌస్‌ఫుల్ బోర్డు ప్రత్యక్షం! రెట్టింపు రేటుకు బ్లాక్‌లో టిక్కెట్లు దొరుకుతున్నాయి. అలాంటి టిక్కెట్లు కొనడం అతనికిష్టం లేక ఈసురోమని ఇంటికెళ్లవలసి వచ్చింది.

పుణ్యక్షేత్రాలకు వెళితే స్పెషల్ దర్శనం అతనికిష్టం ఉండదు. అదీ ఒక విధమైన బ్లాక్ మార్కెట్ అని అతని ఉద్దేశం. ఉచిత దర్శనమే అతని అభిమతం. అందుకోసం కష్టపడడం, కాలం వృథా అవడం, బస్సులూ, ట్రైన్లూ మిస్సయి ఖర్చులు పెరిగినా అతనికి ఆనందమే. ఇవన్నీ ఒక ఎత్తు. పరీక్షల సీజన్ వచ్చిందంటే అతని సంగతేమో గానీ, శ్వేతకు మహా టెన్షన్. అతడు వాచర్‌గా వెళ్లి కాపీ రాయుళ్లని పట్టుకోవడం, వాళ్లు ఎదురుతిరిగి చెయ్యి చేసుకోవడం, రాళ్లు రువ్వడం, రభస చేయడం పరిపాటి. అదృష్టం బాగుండి చిన్న గాయాలతోనే అతడు తప్పించుకుంటూ వస్తున్నాడు గానీ ఎప్పుడేమవుతుందోనని ఆమె బెంగ.

ఖరీదైన కొత్త మోడల్ చీరలు కొనుక్కోవాలనీ, నెలకొకసారైనా బ్యూటీ క్లినిక్‌లో అందానికి మెరుగులు దిద్దుకోవాలనీ, ఫ్యాషన్ నగలు ధరించాలనీ పెళ్లి కాకముందు శ్వేత కన్న కలలన్నింటినీ ఆయన ఆశయాలు నాశనం చేసేశాయి.

గణితం బోధించడంలో అతడు సరుకు, సత్తా ఉన్న గొప్ప లెక్చరర్. ఇంటి వద్ద ట్యూషన్లు చెబితే లక్షలు ఆర్జించి భార్య కోరికలన్నీ తీర్చగలవాడే. కానీ సర్వీసు నిబంధనలకు విరుద్ధమని ట్యూషన్లు చెప్పడు. దానాదీనా అతనికి గొర్రె తోక జీతమే పదివేలు. దానితో సంసారం గడవడం గగనం. ఇంక విలాసాలకు తావేది?

క్రమంగా ఆమెలో తిరస్కార ధోరణి, అసంతృప్తి రగులుకున్నాయి.

ఎవరూ పాటించని ఆదర్శాలు మీకెందుకని భర్తతో వాదనకు దిగుతోంది. ఒక్కోసారి పోట్లాడుతోంది కూడా. పుట్టింటికి పోయి విడాకుల నోటీసు పంపాలన్నంతగా ఎన్నోసార్లు ఉక్రోషం కలిగినా తమాయించుకుంటోంది. ఇప్పుడతను సస్పెండ్ అయ్యాడు. మళ్లీ ఉద్యోగంలోకి తీసుకుంటారో లేదో? తీసుకోకపోతే ఇకపై పస్తులే అని ఆమె ఆక్రోశం.

***

శ్వేత భయపడినట్లే జరిగింది. శివాని తండ్రి కేసు పెట్టాడు.

''యువరానర్! క్రమశిక్షణ కనుమరుగు అవుతున్న ఈ రోజుల్లో తను స్వయంగా క్రమశిక్షణ పాటిస్తూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ కోసం పాటుపడే సత్యప్రకాశ్ పరీక్షల్లో కాపీ చేస్తూ, పట్టుబడిన శివానిని మందలించాడు. జరుగుతున్నవి పెద్ద పరీక్షలు కాదు. నెలవారీ టెస్టులు మాత్రమే. వాటి ప్రాముఖ్యత అంతగా ఉండదు. అయినా కాపీ చేస్తూ పట్టుబడిన విషయం తల్లిదండ్రులకు తెలిస్తే ఎంత రభస చేస్తారో అన్న భయంతోనే శివానీ ఆత్మహత్య చేసుకుంది గానీ, లెక్చరర్ మందలించినందుకు కాదు. అదీకాక పరీక్ష రాస్తున్న విద్యార్థి వద్ద ఎలాంటి చీటీ ఉన్నా దాని నుంచి ఆ విద్యార్థి కాపీ చేస్తున్నా, లేకున్నా చీటీ ఉంటే చాలు మోసానికి పాల్పడినట్లే. అలాంటి వారిని కఠినంగా శిక్షించి క్రమశిక్షణ అలవరచాలి అని సుప్రీం కోర్టు తీర్పు ఉంది.మరో కేసు సందర్భంగా అదే సుప్రీంకోర్టు దురుద్దేశంతో కాక మంచి కోసం కోపంగా మందలించడం ఆత్మహత్యను ప్రేరేపించడంగా భావించనక్కర్లేదని తీర్పు ఇచ్చింది. ఆ రెండు తీర్పుల దృష్ట్యా సత్యప్రకాశ్ నిర్దోషి'' అని గట్టిగానే వాదించాడు అతని తరపు లాయర్ వివేక్.

అయితే లెక్చరర్ గారు దురుద్దేశంతో తిట్టడం వల్లనే మనస్తాపం చెందిన శివాని ఆత్మహత్య చేసుకుందని నలుగురు విద్యార్థులు ఏకకంఠంతో ఘోషించారు.

ప్రేక్షకుల గ్యాలరీలో తలవంచుకుని కూర్చున్న శ్వేత మనసు వికలంగా ఉంది. పరీక్షల్లో విద్యార్థులు కాపీ కొడుతూనే ఉంటారు. అందరిలాగా తన భర్త చూసీచూడనట్లు వదిలేస్తే ఈ సమస్య వచ్చేదే కాదు. ఆదర్శాలంటూ కొంప మీదకు తెచ్చాడు ఈ మహానుభావుడు! అని ఆమె గుండె రగిలిపోతోంది.

సత్యప్రకాశ్ తరపున సాక్ష్యం చెప్పడానికి ఎవరూ లేరు. వాదనలు ముగిసినట్టే. న్యాయమూర్తి ఒక నిర్ణయానికి వచ్చేలోగా ప్రేక్షకుల గ్యాలరీలో ఉన్న ఒక అమ్మాయి లేచి నిలుచుంది. ఆమె కళ్లల్లో కన్నీరు. ముఖంలో ఆవేదన. వైఖరిలో టెన్షన్.

న్యాయమూర్తి అనుమతితో బోనులోకి వచ్చింది.

''యువరానర్! న్యాయస్థానంలో భగవద్గీత మీద ప్రమాణం చేసినా ఆ నలుగురు విద్యార్థులూ అబద్ధమే చెప్పారు. న్యాయాన్ని పరిరక్షించడానికి నల్లకోటు తొడుక్కున ఆ లాయర్ గారూ అబద్ధమే చెప్పారు. నాకే కాదు, శివానికి, ఇంకా ఎందరో విద్యార్థులకు లెక్చరర్ సత్యప్రకాశ్ గారంటే గౌరవం, అభిమానం ఉన్నాయి. ఆయనెప్పుడూ ఎవరినీ తిట్టలేదు. వేధించలేదు. విసుక్కోకుండా ఎంతో ఓపికగా మా డౌట్స్ క్లియర్ చేసే ఆయన ఆదర్శ లెక్చరర్....'' ప్రసన్న ఇంకా ఏదో చెబుతూండగానే-

''నలుగురు ఔనన్నది నువ్వు కాదంటున్నావ్! ఆ లెక్చరర్ నీకు డబ్బిచ్చాడా? లేక మీ ఇద్దరి మధ్యా ఏదైనా సంబంధం...'' వెటకారంగా అన్నాడు అటువైపు లాయర్.

ఉలిక్కిపడింది ప్రసన్న. ఎగసి వస్తున్న కన్నీళ్లను సర్రున కుడిచేతి వేలితో విసిరికొట్టి తలెగరేసి ''మీ అమ్మాయి తన లెక్చరర్‌ని పొగిడితే మీరిలాగే అడుగుతారా సార్? మీ భార్య పక్కింటి కుర్రాడిని మెచ్చుకుంటే ఇలాగే సంబంధం అంటగడతారా?'' ఖంగుమంది ప్రసన్న గొంతు.

ఆ ఎదురుదాడికి అవాక్కు అయిన లాయర్ అంతలోనే తేరుకొని ''ఇలా మాట్లాడ్డం కోర్టు ధిక్కారం అవుతుంది తెలుసా?'' అని గద్దించాడు.


ప్రసన్న వెక్కి వెక్కి ఏడుస్తూ కుప్పకూలిపోయింది. ఉలిక్కిపడ్డ ప్రేక్షకులు అయ్యోపాపం అనుకున్నారు. సానుభూతి వెల్లువైంది.

ఆమెను ఓదార్చి మంచినీళ్లు ఇచ్చాడు లాయర్ వివేక్. ఆమె తేరుకొని, ఎక్కిళ్లు పడుతూ, బెక్కుతూ ''యువరానర్! నాకు కోర్టు వ్యవహారాలు తెలియవు. కోర్టుకు రావడం ఇదే ప్రథమం. హాయిగా కాలేజీలో పాఠాలు వింటూ కూర్చునేదాన్ని. నిజాయితీ కల మంచి లెక్చరర్‌కు శిక్షపడకూడదని కాలేజీ ఎగ్గొట్టి వచ్చినందుకు వికృతమైన ప్రశ్నలో వేధిస్తున్నారు. ఏ నిర్దోషికీ శిక్షపడకూడదని చట్టం చెబుతోంది అంటారు. నిజం చెప్పడానికి వచ్చిన వాళ్లని ఇలా వేధిస్తే పనులు మానుకొని సాక్ష్యం చెప్పడానికి ఎవరు వస్తారు యువరానర్?'' అంది.

''ఆ నలుగురు విద్యార్థులు వచ్చారు కదా!'' వెటకారంగా అడిగాడు లాయర్.

''వాళ్లకి చదువులు అక్కర్లేదు. తండ్రులు సంపాదించిన డబ్బుతో జల్సాగా తిరుగుతుంటారు. సమ్మెలు, బందులూ, ఆందోళనలూ మహా ఇష్టం వాళ్లకి'' బుస్సుమంది ప్రసన్న. ఆమె ఇంకా ఏదో చెప్పబోగా లాయర్ అడ్డు తగిలాడు.

''నన్ను చెప్పనివ్వండి సార్!'' అంటూ ఆవేశంగా అరిచి, ''యువరానర్! శివాని క్లోజ్ ఫ్రెండ్‌గా నేనిప్పుడు చెబుతున్నా. ఆమె ఆత్మహత్యకు ఆమె తల్లిదం



ద్రులే కారణం!'' ఖంగున అంది.

ఆమె స్వరంలో ధ్వనించిన నిజాయితీ అందర్నీ నివ్వెరపరిచింది.

''నేను చెప్పేది నిజం! శివాని ఆత్మహత్యకు ఆమె తల్లిదండ్రుల వేధింపులే కారణం. కామర్స్ చదివి, ఎంబిఏ చేయాలని శివాని కోరిక. బిటెక్ చేయాలంటూ బలవంతంగా ఆమెను ఎంపిసి గ్రూపులో చేర్పించారు తల్లిదండ్రులు. ఆ పాఠాలు తలకెక్కక టెస్ట్‌లలో మార్కులు తక్కువ వస్తే సూటిపోటీ మాటలతో వేధించేవారు. శివాని ఇంటికి వెళ్లడానికే భయపడేది. కాపీ చేస్తూ పట్టుబడినట్లు తెలిస్తే ఇంట్లో ఎంత బీభత్సం జరుగుతుందోనని భయపడి మేడ పై నుంచి దూకేసింది'' ధృడంగా చెప్పి చుట్టూ చూసింది ప్రసన్న. అందరూ మౌనంగా, ఆసక్తిగా వింటున్నారు.

''శివానిని ర్యాగింగ్ పేరిట వేధించి ఇప్పుడామె మృతదేహం తరపున సాక్ష్యం చెప్పడానికి వచ్చినవాళ్లు ఈ లాయర్‌గారి దృష్టిలో మహానుభావులు! ఇంట్లో కూడా మనశ్శాంతి లేకుండా వేధించి చంపిన తల్లిదండ్రులు గౌరవనీయులు! నీతి, నిజాయితీలు గల లెక్చరర్ ఈయన దృష్టిలో దోషి! నిజం చెప్పడానికొచ్చిన నేను అపరాధిని! ఎంత గొప్పగా ఉందండీ మీ వాదన!'' సూటిగా లాయర్‌ని చూస్తూ అంది ప్రసన్న.

ప్రేక్షకులలో మందహాసాలు విరిశాయి. కొందరు నవ్వేశారు కూడా. లాయర్‌కి రోషం పొడుచుకొచ్చింది.

''అమ్మాయ్! నువ్వు మళ్లీ కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నావ్! నువ్వు చెప్పే కాకమ్మ కథలు నమ్మడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు'' అరిచాడు.

ప్రసన్న చటుక్కున తన హ్యాండ్‌బ్యాగ్‌లోంచి ఒక డైరీ తీసి–

''యువరానర్! శివానికి డైరీ రాసే అలవాటుంది. తన భావాలు తల్లిదండ్రులకు తెలిస్తే రభస చేస్తారని దాన్ని కాలేజీ డెస్కులో దాచుకుంది. ఈ డైరీ చదివితే నిజం మీకే తెలుస్తుంది'' అంటూ దాన్ని న్యాయమూర్తికి అందజేసింది.

కోర్టుని ఒక అరగంట వాయిదా వేసి ఇద్దరు లాయర్లను తన ఛాంబర్‌కి రప్పించి డైరీ చదివి వినిపించాడు న్యాయమూర్తి.

ప్రసన్న చెప్పిన విషయాలన్నీ ఆ డైరీలో ఉన్నాయి.

## ఫిబ్రవరి 1న సంగీతకు పెళ్లి?

'పెళ్లాం ఊరెళితే...', 'ఖడ్గం', 'ఈ అబ్బాయి చాలా మంచోడు' లాంటి హిట్ సినిమాల ఫేమ్ సంగీతను గుర్తుపట్టే ఉంటారు. ఆ సంగీతే ఇప్పుడు ఓ ఇంటిదవబోతోంది. సినీగాయకుడు క్రిష్‌ని ఫిబ్రవరి ఒకటవతేదీన ప్రేమ వివాహం చేసుకోబోతోంది. ఈ పెళ్లి క్రిష్ తల్లిదండ్రులకు ఇష్టం లేదని అంటున్నారు. చెన్నయ్‌లోని తిరువన్నామలై గుళ్లో జరగబోయే ఈ వివాహానికి పలువురు సినీ ప్రముఖులు హాజరుకానున్నారు. అయితే క్రిష్ తల్లిదండ్రులు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా ఈ గుడిలోనే వారిద్దరి పెళ్లి జరుగుతుందని చెబుతున్నారు. క్రిష్, సంగీత చాలా కాలంగా ప్రేమించుకుంటున్నా, సంగీత కానీ, క్రిష్ కానీ ఈ విషయాన్ని ధృవపరచలేదు.



శివానీకి తల్లిదండ్రులంటే ఎంత భయమో, లెక్చరర్ సత్యప్రకాశ్ అంటే ఎంత గౌరవమో, ఆ నలుగురు విద్యార్థులు తనని ఎలా వేధించే వారో–అన్ని వివరాలూ డైరీలో ఉన్నాయి. ఇంట్లో మానసిక హింసని తట్టుకోలేక నాకు చావాలని ఉంది అని చాలా సార్లు రాసుకుందామె. డైరీలోని దస్తూరీ శివానిదే అని నిర్ధారణ అయ్యాక కేసు కొట్టేశాడు న్యాయమూర్తి.

***

కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పడానికి భయపడ్డ విద్యార్థులూ, లెక్చరర్లూ ఇప్పుడు ఇంటికొచ్చి సత్యప్రకాశ్‌ని అభినందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. శివాని మరణం తర్వాత సత్యప్రకాశ్ మీద దుమ్మెత్తి పోసిన మీడియా ఇప్పుడు పొగడ్తల వర్షం కురిపించింది.

నలుగురు నడిచే బాటలో వెళ్లమని భర్తని వేధించి ఒక క్షణంలో విడిపోవాలని కూడా అనుకున్న శ్వేత ఇప్పుడు విద్యార్థుల అభిమానం, లెక్చరర్ల గౌరవం, మీడియా ప్రశంసలూ చూసి గర్వపడింది. ప్రసన్న కూడా నలుగురూ నడిచే బాటను అనుసరించి నాకెందుకీ రొస్టు అని భావించి సాక్ష్యం చెప్పేందుకు కోర్టుకి వెళ్లకపోతే ఏం జరిగేదో తలచుకోవడానికే భయం వేస్తోంది శ్వేతకు.

తన పిచ్చిగానీ నలుగురు నడిచే బాటలో ప్రమాదాలుండవా?

నిజానికి గుర్తింపు, ప్రతిభ, వ్యక్తిత్వం లేని వారే సమస్యలెందుకులే అని నలుగుర్నీ అనుసరించి పోతూ గుంపులో గోవిందయ్యల్లాగ మిగిలిపోతారు. నలుగురూ చేస్తున్నారు, మనం చేస్తే తప్పేమిటి? అనుకొని తాగి తందనాలాడవచ్చు. అక్రమ సంబంధాలు పెట్టుకొని భార్యని హింసించవచ్చు అనిపించిందామెకు.

''మా ఆయన బంగారం!'' సగర్వంగా అనుకొని మురిసిపోయింది.

*

చిరునామా
పి.సి.పట్నాయక్,
2-28-5 అప్‌స్టెయిర్స్, చేదూరి వారి వీధి,
శ్రీనగర్, కాకినాడ-533003

క్రొత్త ఢిల్లీలో ఆంధ్రా హోటల్
SOUTHERN TRAVELS GROUP
ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ
HOTEL SOUTHERN
style. comfort. enjoy
అధునిక ప్రయాణ సౌకర్యాలతో, ఉత్తర భారత యాత్రలు నిర్వహిస్తూ ప్రతి తెలుగింటా సుపరిచితమైన సదరన్ ట్రావెల్స్ వారి అనుబంధ సంస్థ "HOTEL SOUTHERN, Karol Bagh, New Delhi-5. ప్రముఖ వ్యాపార కూడలిలో, అధునాతన సౌకర్యములతో నిర్మింపబడి, 125 రూములు, Business Centre, కామత్ / అమరావతి రెస్టారెంట్లు గల హోటల్ సదరన్. ఢిల్లీలో అసలైన తెలుగు భోజనం లభించును.
Free pick up from Nizamuddin / New Delhi Railway Stations and Airport

క్రొత్త ఢిల్లీలో
విజయవాడ రెస్టారెంట్
On 1st Floor, Southern Travels Buildings, Karol Bagh, New Delhi
ఇడ్లీ, MLA పెసరట్టు, వడ, దోశ ( కొబ్బరి & అల్లం పచ్చళ్ళు, కారంపొడి, నెయ్యి, సాంబారులతో ) మరియు రుచికరమైన తెలుగు వంటలు - ఆవకాయ, గోంగూర, టమోట పచ్చళ్ళు, బందరు లడ్డు, చక్కెరపొంగలిలతో
విజయవాడలోని బాబాయి హోటల్, శీను రెస్టారెంట్‌లలో లభించే వంటలు మీకు ఢిల్లీలోని మా రెస్టారెంటులో లభించును.
★ VISIT Our Restaurant for Delicious Andhra Food ★

SOUTHERN TRAVELS
happy holidaying...
SOUTHERN TRAVELS PVT. LTD.
(Recognised by Ministry of Tourism, Govt. of India) Since 1970
Winners of National Tourism Award as "Best Domestic Tour Operator" in India from Ministry of Tourism, Govt. of India.
18/2, Arya Samaj Road, Karol Bagh, New Delhi-05. Tel.: 011-4353 2800 (100 Lines), 2875 8728
Fax: 011-2875 7308, e-mail: info@southerntravels.in
Book online through
www.southerntravelsindia.com
Our Tour Packages, Hotels in India & Domestic Flight Tickets



| Our Offices : | Bangalore | Chennai | Mumbai | Hyderabad | Vijayawada | Vizag |
|---|---|---|---|---|---|---|
| Tel. : | 080 - 2226 2633 | 044 - 2538 5253 | 022 - 2501 0027 | 040 - 2331 8866 | 0866 - 257 6624 | 0891 - 274 5565 |